# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 26 , ఏప్రిల్ 2024 | పేజీలు : 05


## అక్రమంగా దాచిన పిడిఎస్ బియ్యం పట్టివేత




మెయిన్ లో...

# ట్రామా సెంటర్ ఏర్పాటుకు కృషి



### మృతదేహాలు సందర్శించి నివాళులర్పించిన ఎంఎల్ఎ పద్మాతిరెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ :** జాతీయ రహదారిపై కోదాడ బైపాస్ సమీపంలో దుర్గాపురం స్టేజీ వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల కుటుంబాల ఎమ్మెల్యే పద్మాతిరెడ్డి సంతాపం, సానుభూతి తెలియజేశారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సంబంధిత వైద్యాధికారులను కోరారు. రెండురోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కుటుంబం భార్య భర్తలు చనిపోవడం జరిగిందని ఆ ఘటన మరువక ముందే ఈ ఘటన జరిగిన ఆరుగురు మృతిచెందడం చాలా బాధాకరమన్నారు.జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా కోదాడలో ట్రామా సెంటర్ ఏర్పాటు అత్యవసరమని దీని ఏర్పాటు కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఈ విషయాన్ని గతంలో కోదాడలో వందపడకల హాస్పటల్ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ట్రామా సెంటర్ మంజూరు కృషి చేస్తామన్నారు.

### కోదాడ వైద్యశాలను సందర్శించిన జిల్లా ఎస్‌పి

పట్టణ శివారులో రోడ్డు ప్రమాదం ఘటనపై జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హుటాహుటిన కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డియస్పీ శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

## 27న జరిగే ర్యాలీని విజయవంతం చేయాలి : ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఈనెల 27న తిరుమలగిరి పట్టణంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ర్యాలీని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం పట్టణంలోని ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజార్టీని అందించేలా ప్రతి కార్యకర్త, నాయకులు పని చేయాలన్నారు. గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాల్లో ఆయా శాఖల అధ్యక్షులు నాయకులు, ప్రజాప్రతినిధులను సమన్వయం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వై నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూర్య రాములు, నాయకులు పాలకురి రాజయ్య, ధరావత్ జమ్మిలాల్ నాయక్, సుంకరి జనార్ధన్, కందుకూరి అంబేద్కర్, వీరేష్, లక్ష్మయ్య, వెంకన్న, నవిన్ పాల్గొన్నారు.



# ఓటర్ స్లిప్‌లను ప్రతి ఇంటికి అందించాలి : కలెక్టర



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** లోక్ సభ ఎన్నికల సందర్భంగా బిఎల్ఒలు ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్స్‌ను అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయం నుండి వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పని చేస్తున్న బూత్ స్థాయి అధికారులు ఈనెల 25 నుండి 28 వరకు ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్స్ పంపిణీని వేగవంతంగా నిర్వహించాలన్నారు. తహసీల్దార్లు, సెక్టార్ అధికారులు పర్యేవక్షణ చేసి రోజువారి నివేదికను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు సత్యనారాయణ, శ్రీనివాసరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

లోక్ సభ ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాకలతో కలిసి రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 28తేదీ వరకు పంపిణీ చేయనున్న ఓటర్ స్లిప్ల పంపిణీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. 85 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. హోం ఓటింగ్ కోసం 12డి ఫారములు 6070 ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు 354 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్‌పి సీఈఓ అప్పారావు, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వర్ రావు, సవరాల సత్యనారాయణ, కోట గోపి, అబిద్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు ...పట్టించుకోని అధికారులు



2

## ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్‌కు స్వాగతం



2

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం /నల్లగొండ :** ఈ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై జిల్లా ప్రజలలో అవగాహన కల్పించేందుకు గాను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు స్వయంగా రచించి, రూపొందించి, గానం చేసిన ఆడియో పాటల సిడిని ఆమె గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఆడియో సిడి ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, వేడి గాలులు సైతం వీస్తున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. నీరసంగా అనిపించడం, ఒళ్లంతా వేడి కావడం, తలనొప్పి, వాంతులు, విరేచనాల వంటి లక్షణాలు కనబడితే తక్షణమే చక్కర, ఉప్పు ద్రావణాన్ని తాగాలని, ఆ వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌కు చూపించుకోవాలని తెలిపారు. అంతేకాక ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, అత్యవసరమై బయటకు వెళ్ళవలసి వస్తే వదులు దుస్తులు, లేత, పల్చటి దుస్తులు ధరించాలని, నిలువ ఉంచిన ఆహారం తినకూడదని, మాంసాహారం తినకుండా చూసుకోవాలని, ద్రవపదార్థాలు, పండ్లు



వంటివి ఎక్కువగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఘన శ్యామ్, వైస్ ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్‌కు స్వాగతం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ గురువారం జిల్లాకు వచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తన ఛాంబర్లో పుష్పగుచ్ఛం అందజేసి సాధారణ పరిశీలకులకు స్వాగతం పలికారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ లోక సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లాలోనే ఉండి ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తారు. అనంతరం ఆయన లోక సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి చందన దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పరిపాలనపై చిత్తశుద్ధి లేదు



**ప్రజాపక్షం/చండూరు :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బిజెపి మండల ,పట్టణ నాయకులు విమర్శించారు. చండూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఓట్లు అడగడం సరికాదని అన్నారు. భువనగిరిలో బూర నర్సయ్యను భారీ మెజార్టీతో గెలించాలని ప్రజలను కోరారు. బడుగు ,బలహీన వర్గాల నాయకులకు బిజెపి పెద్ద పీఠ వేస్తుంటే కాంగ్రెస్ పార్టీ ర్వలేక పోతుందన్నారు. సమావేశంలో బిజెపి మున్సిపల్ , మండల అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, ముదిగొండ ఆంజనేయులు, ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు ప్రధాన చౌరస్తాలో ఎండ కాలంను దృష్టిలో ఉంచుకొని గాంధీజీ పౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గాంధీజీ పౌండేషన్ చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉండే చండూరు ప్రధాన చౌరస్తాలో ఎండాకాలంలో ప్రజలు ఎవ్వరు దహార్తికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రాన్ని పట్టణ ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, గజ్జల కృష్ణారెడ్డి, వేణు, జానయ్య, భీమనపల్లి శేఖర్, బ్రహ్మం,ఐతరాజు మల్లేశం,బోడ వెంకటేశం,శంకర్ రెడ్డి, మహేష్ నందు ,కిరణ్,సత్యం ,శ్రీకాంత్,రాజు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాదులు రావని హైద్రాబాద్ మలక్‌పేట యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ జి.కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌వీ గార్డెన్‌లో న్యూమోనియా వ్యాదిగ్రస్తులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్రోకో న్యూమోనియా వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి వాటి వల్ల ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్ సోకి న్యూమోనియా వ్యాది ప్రబలుతుందని తెలిపారు. ఈ వ్యాది ధూమపానం వల్ల, కాలుష్యం వల్ల, చల్లని పదార్థాలు తీసుకోవడం వల్ల వస్తుందన్నారు. ఈ వ్యాదిని సకాలంలో గుర్తిస్తే అతి తక్కువ ఖర్చుతోనే వ్యాదిని అంతం.

## కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనమవుతుంది



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనమవుతుందని మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యరమంద కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మేధావులు,విద్యావంతులు కృషి చేయాలన్నారు. నల్లగొండ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకమని కేంద్రంలో రాహుల్‌గాంధీ ఇచ్చిన ఐదు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలన్నారు. దేశంలో కీలకమైన చట్టాలు అమలు కావాలంటే కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరమన్నారు. దేశానికి గాంధీ కుటుంబం చేసిన త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సమాచార హక్కు చట్టం సాధ్య మైందని ఈ ఎన్నికల్లో ఆర్టీఏ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్‌కు ఓటు వేసేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి శివ, నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బైరు సైదులు,శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు జోసఫ్‌రెడ్డి, చింతకాయల సైదులు, శంకర్, పుల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా మలేరియాను నివారించుట ఎలా అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మండల వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మనం నివసించే ప్రాంతాలలో దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.


## ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన కెఎల్‌ఎన్ విద్యార్థులు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో కేఎల్‌ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గత 18 సంవత్సరాలుగా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు పొందుతున్నారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో విద్యార్థులు ప్రధమ, ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినట్లు కళాశాల కరస్పాండెంట్ బి.కిరణ్‌కుమార్, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్‌ఎన్. రెడ్డి, హన్మంతరెడ్డి, చైతన్యలు తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను అభినందించి మాట్లాడారు.

పరీక్ష ఏదైనా విజయమే తమ విద్యార్థుల సొంతమని నిరూపించి రాష్ట్ర స్థాయిలో నెం.1 ర్యాంకులు తీసుకురావడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో నౌషిన్ 467, హాసిత 466, అఫన్ 466, బైపీసీలో అంజుమ్ 435, సమీ కసిఫానూరిన్ 431, సెకండ్ ఇయర్‌లో చరిత 985, పవన్ 982, శ్రవణ్ 981, గీతాంజలి 980, సెకండ్ ఇయర్ బైపీసీలో సంజన 986, సమీర్ 983 మార్కులు సాధించినట్లు తెలిపారు.

## జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటిన కెఎల్‌ఎన్ విద్యార్థులు





**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో కేఎల్‌ఎన్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ బి.కిరణ్‌కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. పమ్మి చంద్రమౌలేశ్వర్‌రెడ్డి ఆల్ ఇండియా 271వ ర్యాంకు, డి.వర్షిత్ సాయి 2811, ఆర్.శ్రీరామ్ 3395వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు. 20 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్‌కు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డి, చైతన్యలు ఉన్నారు.

## పరిశుభ్రతతోనే మలేరియా నివారణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** పరిశుభ్రతతోనే మలేరియాను నివారించవచ్చని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని లింగగిరి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా వ్యాధిని తగ్గించడానికి మలేరియాపై పోరాటాన్ని మరింత వేగవంతం చేయాలని కోరారు. మలేరియా వ్యాధి ఆడ అనాఫిలియస్ దోమ కుట్టడం వలన ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని, చలి జ్వరంతో పాటు తలనొప్పి,ఒళ్ళు నొప్పులు ఉంటాయని ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇంటి చుట్టు పక్కల పగిలిన కుండలు, టైర్లు, జాడీలు, డిస్పోజిల్ గ్లాస్‌లు లేకుండా చూడాలని వారానికి ఒకసారి ఒక రోజు డ్రై డేను పాటించి నీటితొట్లు, డ్రమ్ములు, ఓవర్ హెడ్ ట్యాంకులను కడిగి ఆరబెట్టాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ వాణి, సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఎల్.టి రమేష్, విజయశ్రీ, లలిత, వరలక్ష్మి ,ఝాన్సీ,ప్రశాంతి,స్వరూప, జ్యోతి,సంతోషి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన దివ్యశ్రీ, సాయిప్రియ





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రానికి చెందిన చెలమల్ల మల్లేష్ నాగమణి దంపతుల కుమార్తె చలమల్ల దివ్యశ్రీ ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 462 మార్కులను, బొడ్డుపల్లి రాములు ధనమ్మల కుమార్తె బొడ్డుపల్లి సాయిప్రియ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 455 మార్కులు సాధించి ప్రతిభను చాటారు. మంచి మార్కులు సాధించడంతో ఈ విద్యార్థులను తల్లితండ్రులు, కాలనీ వాసులు అభినందించారు.

## భాస్కర్‌రావును విమర్శించడం సబబు కాదు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన పదవులను అనుభవించి అధికారం కోల్పోగానే అన్నం పెట్టిన పార్టీపై, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై విమర్శలు చేయడం సబబుకాదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జున అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 8 సంవత్సరాల నుంచి మిర్యాలగూడ పట్టణ అధ్యక్ష పదవితోపాటు మున్సిపల్ ఛైర్మన్‌గా పదవులు అనుభవించి భార్గవ్ కొన్ని ముఖ్య పార్టీ సమావేశాలు నిర్వహించినప్పటికీ హాజరు కాకపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. తన అనుచరులతో పార్టీ మార్పుపై పలు చర్యలు చేసి అనవసరంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై నిందలు మోపడం ఎంతవరకు సమంజసమన్నారు. రాజకీయ ప్రాధాన్యత లేని వ్యక్తికి ప్రజల్లో గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన వ్యక్తిపై పార్టీపై అసత్య ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. పార్టీ మారడమనే ఆలోచనను మానుకోవాలన్నారు.

# 138వ మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/డిండి :** ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం డిండి మండలంలో మేడే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించటం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని కోరారు. అమెరికా నగరంలో హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్వహించి ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్ట్ మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన చేసి, ఎనిమిది గంటల పనిదినం కై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు వారి గుండాలు, పోలీసుల తుపాకుల కాల్పుల్లో చనిపోయిన వారి రక్తంతో తడిసి ఎగిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు. దశాబ్దాలుగా 29 చట్టాలను సమూలంగా రద్దు చేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 కోడ్‌లను తెచ్చింది అని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను, మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అందించాలని, ఆటో కార్మికులకు, హామాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుసిపాక లింగమయ్య, జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షులు రమావత్ జోహార్‌లాల్, బాలరాజు, జహంగీర్, గెలమ్మ, బాలమ్మ, లక్ష్మమ్మ, సాలమ్మ, లక్ష్మమ్మ, మహేష్, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ తల్లిని వృద్ధాశ్రమానికి చేర్చిన స్పోర్ట్స్ అసోసియేషన్



**ప్రజాపక్షం/దేవరకొండ :** గురువారం ఉదయం 12 గంటలకు హనుమాన్ నగర్‌లో అనాధగా కూర్చున్న తల్లిని గమనించిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు ఆమె వద్దకు వెళ్ళి వివరాలు అడగగా ఏమి చెప్పలేని పరిస్థితుల్లో ఉన్న ఆమెను వెంటనే ఆటోలో ఎక్కించుకొని పట్టణంలోని మహాలక్ష్మి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సంధ్యారెడ్డికి అప్పగించి వృద్ధాశ్రమంలో చేర్చారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ విటి, మహాలక్ష్మి వృద్ధాశ్రమం అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, శ్రీనయ్య, శ్రీను, ఆకాష్, జగన్, చక్రపాణి, నరసింహా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును కబ్జా చేసిన వారిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆర్‌టిసి కాలనీలోని బజారు రోడ్డును కబ్జా చేసి నిర్మాణం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు ఆ గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఇట్టి కాలనీలో కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ కట్టడాలను తొలగించాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/చందంపేట :** మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన నేనావత్ హన్మనాయక్ కుమార్తె శోభారాణి శరత్‌కుమార్‌ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్. ఈ కార్యక్రమానికి టీపిసిసి సభ్యులు జాల నర్సింహారెడ్డి, జెడ్పిటిసి బుజ్జిలచ్చిరాంనాయక్, ఎంపిపి పార్వతి, ఏఎంసి మాజీ చైర్మన్ వెంకటయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిటిసి బిక్కు, మాజీ ఎంపిటిసి మహాలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుత్తాను విమర్శిస్తే సహించేది లేదు



**ప్రజాపక్షం/నల్లగొండ :** నలుబై ఏళ్లుగా సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగివున్న శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డిని విమర్శిస్తే ఏ స్థాయి లీడర్‌నైనా సహించేది లేదని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. నల్లగొండలోని గుత్తా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మాజీ ఎంఎల్ఏ గాదరి కిషోర్ ఒక ఉపాధ్యాయుని కొడుకై ఉండి కనీసం వయసులో తన తండ్రి కన్నా పెద్దవాడిని గౌరవించే కనీస సంస్కారం లేని నీచుడు అని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటిలో వేలాది మంది విద్యార్థులు చేసిన ఉద్యమాలను తానే చేసినట్లు తన ఖాతాలో వేసుకొని, తన వెంట నడిచిన స్నేహితులను రాజకీయంగా అణిచివేస్తూ తానే ఉద్యమకారుడిగా చలామణై ఆ కోటాలో ఎంఎల్ఏ టికెట్ తెచ్చుకొని గెలిచి తుంగతుర్తి ప్రాంతానికి చేసిందేమిలేదన్నారు. కేవలం దొంగనోట్ల చలామణి, ఇసుక దందా చేస్తూ కోట్లు సంపాదించుకొని జిల్లాలో ఎంతోమంది నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోవడానికి కారకుడు కిషోరేనని అన్నారు. ఆయన రాజకీయ చరిత్ర ఆ ప్రాంత ప్రజలు ఆలస్యంగా తెలుసుకొని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించి తరిమికొట్టారన్నారు. ఇప్పటికైనా తన స్థాయికి మించి విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కనగల్ జడ్‌పిటిసి చిట్ల వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐతగోని స్వామి గౌడ్, బకరం వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్,వెంకటేశ్వర్ రావు, గోపాల్ రెడ్డి, యామ దయాకర్, హరికృష్ణ,మునాసు వెంకన్న, చిలుక రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** మంచి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ అనుభవం ఉన్న వైద్యుల సలహాలు పాటిస్తూ ఉండాలని కార్పొరేట్ స్థాయి వైద్యం పేదవారికి అందాలంటే ఉచిత వైద్య శిబిరాల ద్వారానే సాధ్యమవుతుందని రెడ్ క్రాస్ చైర్మన్ నల్లగొండ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ టులయన్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ క్లబ్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నల్లగొండ బ్రాంచ్ ఆధ్వర్యంలో కాంటినెంటల్ హాస్పిటల్ గచ్చిబౌలి వారి సహకారంతో గురువారం నల్లగొండ క్లబ్‌లో మెగా ఉచిత వైద్య శిభిరాన్ని క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటినెంటల్ హాస్పిటల్ గచ్చిబౌలి ఆర్తో డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి తన సొంత జిల్లా మీద ప్రేమతో వారి టీం ద్వారా ఉచిత వైద్యం సేవలు చేయడం అభినందనీయమని అభినందించారు. క్లబ్ సెక్రటరీ చల్లా రమణ మాట్లాడుతూ ఎంతో ఖర్చు పెడితే గాని దొరికే వైద్యం ఉచితంగా సుమారుగా 200 మంది ఉచిత వైద్యం అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా డాక్టర్ల బృందం ఆర్తో డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి కార్డియాలజిస్ట్ డాక్టర్ సి వి ఎన్ మూర్తి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జగదీష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్యాంపులో జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం వి గోనారెడ్డి, కోశాధికారి కోరుకొండ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరి వన్ కాసర్ల వెంకటరెడ్డి, కమిటీ మెంబర్స్ కె. ముత్యంరెడ్డి, పి వెంకటేశ్వర్లు, అనీఫ్, శ్రీధర్, సతీష్, వై శ్రీనివాస్, ఎం వెంకన్న, శివశంకర్, వెంకట్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



**ప్రజాపక్షం/చిట్యాల :** మే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మతతత్వ పార్టీ బిజెపిని డిపాజిట్లు రాకుండా ఓడించి భారత ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ అనుభంద సంస్థ ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి ఈరగాని నాగన్నగౌడ్ ఓటర్లను కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులు కుందూరు రఘువీరారెడ్డి, చీమల కిరణ్‌కుమార్‌రెడ్డిలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని, ప్రజా సంక్షేమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని వరుస క్రమంలో అమలులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందని అందుకోసం కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు బలపరచాలని నాగన్నగౌడ్ కోరారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్, వీవర్స్ సెల్ చైర్మన్ వనమాల రమేష్, నాయకులు కందుల విజయ్‌కుమార్, కామాటి లింగయ్య, ఎడ్ల మహాలింగం పాల్గొన్నారు.

## ఎంపిగా బూర నర్సయ్య గెలుపు ఖాయం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నార్కట్‌పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే మూసిలో వేసినట్టే కాంగ్రెస్ అభ్యర్థికి వేస్తే అది ఎందుకు పనికిరాదని ఈ నియోజకవర్గంలో కోమటిరెడ్డి సోదరులు మంత్రి పదవి కోసం కనీస ప్రజల అవసరాలు తెలియని వ్యక్తిని తీసుకువచ్చి పెట్టారని ప్రతి ఒక్కరు ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచన చేసి ఓటు వేయాలని భువనగిరి నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్ధి ఇప్పటికీ ఉన్నదని ప్రజలకు వివరించారు. అదేవిధంగా తనకు ఓటేసి గెలిపిస్తే మోడీ ఆధ్వర్యంలో ఈ నియోజకవర్గంలో పూర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరివి శంకర్ నియోజకవర్గ ఇంచార్జీ నగరికంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, నియోజకవర్గ కన్వీనర్ మహిళా నరసింహ, మునుకుంట్ల గణేష్, మల్లెబోయిన రమేష్, వీరయ్య, సంతోష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో సమ్మర్ శిక్షణా తరగతులు



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మున్సిపాలిటీలోని అంగడిపేటలో ఉన్న డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో సమ్మర్ క్యాంప్ క్రీడా శిక్షణ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ లను నేర్పించడం జరుగుతున్నందున ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత యువకులు , విద్యార్థులు ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బాలశౌరీ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్‌ను ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 12.30గంటల వరకు మరియు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ,స్విమ్మింగ్ పూల్ విభాగాలలో ప్రతి రోజు ఉదయం 5.45 నుంచి 8.30 వరకు మరియు సాయంత్రం 4.30నుంచి 7 గంటల వరకు నేర్పించడం జరుగుతున్నందున 9440950829 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ బాలశౌరీరెడ్డి తెలిపారు.

## సిపిఎం అభ్యర్థికి ఐద్వా మద్దతు



**ప్రజాపక్షం/చిట్యాల :** భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌కు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) సంపూర్ణ మద్దతును ఇవ్వనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఐద్వా పట్టణ సంఘ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు పేదల పక్షాన, ఎర్రజెండా నాయకత్వాన అనేక ఉద్యమాలు చేసిందని, పోరాటాల ఫలితంగానే తెలంగాణలో భూపంపిణీ జరిగి వెట్టిచాకిరి విముక్తి జరిగిందని గుర్తు చేశారు. వారసత్వ లక్షణాలను పునికిపుచ్చుకుని అనేక సంవత్సరాలుగా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జహంగీర్ గెలుపు ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ప్రభావతి విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, నాయకులు కృష్ణవేణి, అండాలు, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి

## మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయం

ప్రజాపక్షం/కోదాడ : తమ విద్యా సంస్థ ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాలను స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్‌చౌదరి, డైరెక్టర్ మనోహర్‌రెడ్డిలు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సందర్భంగా గురువారం విద్యార్థులకు జరిగిన సన్మాన కార్యక్రమం అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో ఇంటర్ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను అందించే లక్ష్యంతో తమ కళాశాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందుకోసం కార్పొరేట్ కళాశాలల్లో అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యాపరంగా కోదాడలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి కోదాడ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా తమ కళాశాలను స్థాపించామని, కళాశాల నిర్వహణలో పూర్తిగా నైతిక విలువలు పాటిస్తున్నట్లు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి తమ కళాశాలలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు పట్టుదలతో చదివి ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించడం హర్షణీయమన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ఐఐటి, మెయిన్స్, నీట్ పరీక్షలలో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపల్ జీ.వి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయరహదారుల పక్కన వాహనాలు ఆగకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మునగాల : జాతీయ రహదారి పక్కన వహనాలు ఆగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు గురువారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్ద వాహనదారుల కోసం జాతీయ రహదారుల పక్కన విశ్రాంతి స్థలాలు ఉన్నాయని ఆ ప్రదేశాల్లో వాహనాలు నిలుపుకుంటే ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండని,గత మూడు,నాలుగు రోజుల్లోనే మండలంలోని ముకుందాపురం వద్ద రోడ్డు పక్కనే ఆగివున్న కంటైనర్‌ను ఢీకొట్టడంతో విజయవాడకు చెందిన నవ దంపతులు మృతిచెందిన విషయం తెలిసిందే. అది మరువక ముందే కోదాడలోని దుర్గాపురం వద్ద రోడ్డ పక్క ఉన్న లారీనీ కారు వెనుక నుండి ఢీకొట్టిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి ఆరుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు హైవేపై సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీస్ అధికారులు తమ పరిధిలోని వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తక్షణ సహాయం ప్రభుత్వం అందించి ఆదుకోవాలన్నారు.

## ఐపిఎల్ టికెట్ల కుంభకోణంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు) : ఐపిఎల్ మ్యాచ్ టికెట్ల విక్రయాలలో జరుగుతున్న కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ జరిపించి దోషులను శిక్షించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అనంతుల రాము గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు గతంలో ఉప్పల్ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్‌లను నిర్వహించమని, టికెట్ల అమ్మకంలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఏప్రిల్ 25న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజ్ మధ్య జరగనున్న ఐపిఎల్ మ్యాచ్ కోసం గత శుక్రవారం హెచ్‌సిఏ బోర్డు మ్యాచ్ కోసం 36వేల టికెట్లను అమ్మకానికి పెట్టిందన్నారు. అమ్మకానికి పెట్టిన నిమిషాల్లోనే టికెట్లు అయిపోయాయని ప్రకటించిందన్నారు. 36వేల టికెట్లు నిమిషాల్లో ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. పలువురు క్రికెట్ అభిమానులు అవినీతి జరిగిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటి దృష్టికి తెచ్చారని ఆయన అన్నారు. అవినీతిపై ఉన్నతస్థాయి విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా బడుగు లక్ష్మయ్య ఎన్నిక


ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలం టిడిపి అధ్యక్షులుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బడుగు లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వర్కాల వెంకటేశం గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలను సారం కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మారగోని అశోక్, పార్టీ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు, యాట వెంకటేశం, మండల అధికార ప్రతినిధులు పాశం రఘుపతి, నూనె వెంకటేశం, కార్యదర్శి తడక కోటేశ్వర్, నాయకులు ముత్యాల పాపిరెడ్డి, గోశిక పాండు, చిలువేరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బహుదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాస్



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మున్సిపాలిటీలోని ఆరో వార్డు బహదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా వట్టిపల్లి శ్రీనివాస్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఇన్చార్జి వేణు యాదవ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి వారికి నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, పిఎస్ఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు...పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంతో పాటు ఆయా గ్రామాలలోని వీధి దీపాలు పట్టపగలు కూడా వెలుగులు చిమ్ముతున్నాయి ఉదయం రాత్రి తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతుండడంతో విద్యుత్ దుబారాతో పాటు ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలల తరబడి కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి మరి కొన్ని ప్రాంతాలలో అసలు వీధి దీపాలు వెలుగులే లేని పరిస్థితి నెలకొనడంతో ఆయా గ్రామాలల స్థానికులు రాత్రి వేళలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి ఆటోమేటిక్ టైమర్ స్విచ్ బోర్డులు, విడి పరికరాలు కొనుగోలు చేసి అమర్చినా వాటిని పర్యవేక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతుండడంతో వేలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందని ఈ విషయంపై అధికారులను ఎన్ని సార్లు సంప్రదించినా ఫలితం లేదని ప్రభుత్వం నిరంతరం విద్యుత్ ని అందించడానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాలలో నిరంతరం వెలుగుతున్న వీధి దీపాలను చూసి నిరంతరం వెలుగకుండా విద్యుత్ వృదా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుడి నిర్మాణం కోసం రూ. 51వేలు విరాళం

ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో వడ్డెర కులస్థుల కుల దైవమైన ఈదమ్మ ఆలయాన్ని నిర్మించతలపెట్టారు. ఇందుకు గాను గ్రామానికి చెందిన ఇమడపాక భిక్షపతి సత్తమ్మల జ్ఞాపకార్థం వారి కూతురు, అల్లుడు చెన్నపాక పద్మ, శ్రీనివాస్‌లు రూ. 51వేలు గురువారం రోజున ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయం అందించిన దాతలకు కమిటి సభ్యులు అభినందించారు.

## నివాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలేకుండా చూడాలి

ప్రజాపక్షం/తిరుమలగిరి : నివాస ప్రాంతాల్లో ప్రజలు మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని డాక్టర్ మల్లెల వందన అన్నారు. గురువారం పట్టణంలో అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాఫిస్ అనే ఆడ దోమ కుట్టడంతో మలేరియా వ్యాధి వస్తుందన్నారు. దీంతో ఎక్కువగా ప్లాస్మోడియా ఫల్సిఫారం, ప్లాస్మోడియం వైవాక్స్ బారిన పడడంతో చలి జ్వరం, రోజు విడిచి రోజు జ్వరం రావడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రతీ వారం పూలకుండిలు, టైర్లలో, చిన్న పాత్రల్లో నీరు నిల్వలేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రజలు అన్ని జాగ్రత్తలు పాటిస్తే 2030వరకు భారతదేశం మలేరియా రహిత దేశంలోగా ఆవిర్భవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో బిచ్చు నాయక్, సూపర్‌వైజర్లు స్వరూపా, లలిత, నర్సింహారెడ్డి, విజయ, శ్రీలత, తేజశ్ర, వెంకటమ్మ, ధనమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం




ప్రజాపక్షం/నేరేడుచర్ల : లయన్స్‌క్లబ్ ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పశువైద్యశాల నందు పశువైద్యులు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధులు పశువైద్యులైన శంకర్‌రావు,రవిలను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయరంగం తరువాత అనుబంధరంగాలైన పశు,పౌల్ట్రీ, మత్స్య సంపద వంటి వాటి అభివృద్ధిలో పశువైద్యుల కృషి ఎంతో ఉందన్నారు. ఆది నుండి మానవుడి జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో వ్యవసాయం తరువాత పశుపోషణ ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.పశువు క్షాదులకు, జంతుజాల ఆరోగ్య పరిస్థితులకు ఇబ్బందులు తలెత్తకుండా వాటికి వైద్యసేవలు అందిస్తున్న పశువైద్యులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలన్నారు. పశుసంపద ద్వారా రైతులకు దేశానికి ఆదాయం సమకూరుస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథం, రమేష్‌బాబు, షేక్ యూసూఫ్, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మేడే దినోత్సవంతో బిజెపికి బుద్ధి చెప్పాలి




ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మేడే దినోత్సవ వేడుకలతో కేంద్రంలోని మతతత్వ విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ఐక్యమత్యంతో కార్మికులందరూ బుద్ధి చెప్పాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు.గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటియుసి అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మికుల పండుగ రోజైన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు.కేంద్రంలో కార్మిక,రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి విధానాలను ఎండగట్టాలన్నారు.పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి హక్కులను హరించివేసిన కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.మేడే వేడుకల స్ఫూర్తితో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు అన్ని కార్మిక సంఘాలు ఐక్యమత్యంతో పనిచేయాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందిరాల వెంకటేశ్వర్లు,సిపిఐ మఠంపల్లి మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య, ప్రజాసంఘాల నాయకులు ముదుసు పాపారావు, దగ్గుపాటి సత్యానందం,బాణోతు సైదులు, పందగ వెంకన్న, లింగం ధనమూర్తి, రామిశెట్టి సుబ్బారావు, నక్కా వెంకటేశ్వర్లు, మోదాల వీరయ్య, వీరస్వామి, పంకజ్, సంజయ్, రమణ పాల్గొన్నారు.

## ఆసరా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/చిట్యాల : మండు వేసవిలో తహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం విచ్చేసే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గురువారం రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షులు తేరటుపల్లి హనుమంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సరైన ప్రాంతంలో, ప్రజల అవసరానికనుగుణంగా చలివేంద్రం ఏర్పాటు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ, బొబ్బిలి లవ కుమార్, గడగోజు ఎల్లాచారి, నందిపాటి హరీష్, నర్ర ఉపేందర్‌రెడ్డి, ఏదుళ్ళ నర్సిరెడ్డి, అంజపల్లి శివసాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

ప్రజాపక్షం/మునగాల : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని యశోద ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నరాల రుక్మారావు అన్నారు.గురువారం మండలంలోని బరాఖత్‌గూడెంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రం ఏర్పాటు వలన వాహనదారులు, పాదాచారులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఇలాంటి కేంద్రాల ఏర్పాటుకు దాతలు కూడా తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఒరుగంటి రవి, సామాజిక కార్యకర్త గంధం సైదులు, గ్రామపెద్దలు కాలే సామిల్, కరుణాకర్, రెడ్డిపల్లి లక్ష్మణ్, ఇంజనీర్ శంకర్ రావు, తంబిర శ్రీనివాసరావు, బోనాల శ్రీనివాస్, సల్ల గురవయ్య, షేక్ ఇమామ్, వలీ పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో మలేరియా కట్టడి

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రతతో మలేరియాను కట్టడి చేయవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై. పాపారావు అన్నారు. ఏప్రిల్ 25 మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మలేరియా ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మలేరియా పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వై.పాపారావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలతో మరింత ఆరోగ్య ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా 2030 సంవత్సరం వరకు మలేరియా రహిత భారత దేశాన్ని సాధించే లక్ష్యాన్ని వేగవంతం చేయాలని సూచించారు. పరిశుభ్రత పాటిస్తూ ప్రజలు దోమల పెరుగుదలను అరికట్టడానికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డేఫ్రైడే గా పాటించాలని,జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకొని సమాజంలో మలేరియా వ్యాధి పై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ



కార్యక్రమము లో జిల్లా ప్రోగ్రాం అధికారులు. డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ యామిని, ఏఎంవో మధుసూదన రావు,జి.ఇస్తారి, డెమో మధుసూధనరెడ్డి, సాయిరెడ్డి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## బూరనర్సయ్య గౌడ్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ప్రపంచ ప్రఖ్యాతిలో విశ్వగురు నరేంద్ర మోడీ జీ మరొక్కసారి ప్రధానమంత్రి కావాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం గుర్తుకే మన ఓటు వేసి గెలిపించాలని అసలు తెలంగాణ వాదుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బోనగిరి శ్రీనివాస్ నేత అన్నారు. గురువారం భువనగిరిలో బురా నరసయ్య కమలం పువ్వు గుర్తు కరపత్రాలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక రంగాలన్నీ వుడ్చే స్తున్నాడని. ఈ సమయంలో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రతి కుంభ కోణాన్ని బయటికి తీసి దోషులను శిక్షించాలి అన్నారు. కేవలం అబద్ధాల పునాదుల పైన ఓట్లు సీట్లు పొందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుంది తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకోవడం వలన కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కొలి పోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీల నరసింహ, రేపాక వెంకటేష్, నీల బాలరాజు, రామచందర్ గౌడ్, జగదీష్ యాదవ్, మల్లేష్ గంగపుత్ర సత్యనారాయణ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఐటీ హబ్ ఏర్పాటు చేయడమే లక్ష్యం



**ప్రజాపక్షం/రామన్నపేట :** భువనగిరి జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తానని ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కోరారు. దేశాభివృద్ధి ప్రధానమంత్రి మోడితోనే సాధ్యమవుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగు పరిచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ కారిడర్ తేవడంతోపాటుగా రాచకొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తారని ఆయన హామి ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకాలంలో డాక్టర్ వృత్తిని వదులుకోని ప్రజాక్షేత్రంలో అందరి సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేశానన్నారు. కార్యక్రమంలో దాసరి మల్లేశం, తాడూరు శ్రీనివాస్, కనగంటి వెంకటాచారి, డోగిపర్తి సుభాష్, నకిరేకంటి మొగులయ్య, మల్లేశం, పల్లపు దుర్గయ్య, దావునూరి వెంకటేశం, కొమ్ము యాదయ్య, వనం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఫ్యాక్టరీల నుండి విడుదలైన ద్రవ వ్యర్థాల శాంపిల్స్ సేకరణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఉన్న హెజెలో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రసాయన ఫ్యాక్టరీల నుండి విడుదలైన ద్రవ వ్యర్థాల శాంపిల్స్ సేకరించామని ల్యాబ్‌కు పంపించి రిపోర్టుల ఆధారంగా రసాయన ఫ్యాక్టరీలపై తదుపరి చర్యలు తీసుకుంటామని నల్లగొండ రీజనల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్ అన్నారు. సంబంధిత కంపెనీ నుంచి నిబంధనలకు విరుద్ధంగా విష రసాయన వ్యర్థాలు విడుదల చేస్తూ దుర్వాసనతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఈ విష వ్యర్థ ప్రత్యేక ఏర్పాట్లతో పంపకుండా భూమిలోకి వదులుతూ గాలిని భూగర్భ సారాన్ని కలుషితం చేసి పంటలు పండకుండా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు దోతిగూడెం గ్రామ ప్రజలు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం పై అధికారుల ఆదేశాలతో హెజెలో ల్యాబ్స్ ను సందర్శించి ఆయన తనిఖీ చేశారు. కోల్ షెడ్,ల్యాబ్ పరిసర ప్రాంతాలను రసాయన వ్యర్థాలు విడుదల చేసే పైప్ లైన్,డంపింగ్ చేస్తున్న ప్రదేశాలను పరిశీలించారు. కంపెనీ యాజమాన్యం బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతున్న దుర్వాసనతో కూడిన వ్యర్థ రసాయనాల ప్రదేశాలను పరిశీలించి అక్కడి నుంచి మూడు ద్రవాల శాంపిల్స్ మట్టి శాంపిల్స్



తీసుకున్నారు. కంపెనీ యాజమాన్యం వ్యర్థాలను డంపింగ్ చేసి వాటిని మట్టితో కప్పి వేసిన ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. దోతిగూడెం గ్రామవాసి లక్ష్మారెడ్డి, ప్రజల ఫిర్యాదుల,షేర్ చేసిన వ్యర్థ రసాయనాల డిశ్చార్జ్ క్లిప్పింగ్ వీడియోస్ మేరకు ల్యాబ్ ను తనిఖీ చేయడం కోసం సందర్శించామని చెప్పారు. ఫిర్యాదులో పేర్కొన్నట్టుగా కంపెనీ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ద్రవ వ్యర్థ రసాయనాల వాటర్ చెడు వాసన వస్తుందని ప్రాథమికంగా రుజువైందని చెప్పారు. శాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించి వాటిని పరిశోధన చేసి రిపోర్టుల ఆధారంగా పూర్తి నివేదికను పై అధికారులకు పంపుతామనీ తదుపరి చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు. సైంటిస్ట్ డాక్టర్ రాధాకృష్ణ ఆయనతో ఉన్నారు. గ్రామస్తులు మాజి సర్పంచ్ బాలం మల్లేష్,ముద్దం సత్యం, రావుల లింగ స్వామి, శేఖర్‌లు వారి వెంట ఉన్నారు.

## రైతులను దోచుకుంటున్న సోమేశ్వర రైస్ మిల్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల పరిధిలోని పెదరావులపల్లి గ్రామం పరిధిలో ఉన్న సోమేశ్వర రైస్ మిల్లు యాజమాన్యం రైతుల నుండి బస్తాకి ఇవ్వాల్సిన దాన్యం కంటే అదనంగా ధాన్యాన్ని తీసుకుంటున్నారని రైతు సంఘం మండల కార్యదర్శి కోటా రామచంద్ర రెడ్డి అన్నారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో గౌస్ కొండ పెదరావులపల్లి ఇంద్రియాల శివారెడ్డి గూడెం గ్రామ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఎసిఎస్ జూలూరు పరిధిలో పెద్ద రావులపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి ధాన్యాన్ని ఒక బస్తాకు ఇవ్వవలసిన దానికంటే అదనంగా ధాన్యం ఇస్తేనే దిగుమతి చేసుకుంటానని సోమేశ్వర రైస్ మిల్ అనడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఆరు కాలం కష్టపడి పండించినటువంటి పంటను రైస్ మిల్లు అదనం పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు.వెంటనే అధికారులు స్పందించి ఇలాంటి సంఘటన జరగకుండా రైస్ మిల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైస్ మిల్లులో తూకం లోపాలు ఉండి ధాన్యం తక్కువ వస్తుంది అనే పేరుతో రైతులకు ధాన్యం కోత విధిస్తున్నారని అన్నారు. రైతులు ఆందోళన చేయగానే వెంటనే తూకాన్ని సరి చేసుకున్నారు కానీ అంతకంటే ముందు తరుగు పేరుతో దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని కూడా ఇంకా 12 లారీల ధాన్యానికి సంబంధించిన ట్రక్ సీట్ కూడా ఇవ్వలేదని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి రైస్ బిల్లు పైన చర్యలు తీసుకొని దానికి సంబంధించిన ట్రక్ సీట్లను రైతులకు వెంటనే అందే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునారావృతం అయితే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు రైతులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మాదిగల సమస్యల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ప్రభుత్వాలు ఎన్ని మారిన గ్రామ గ్రామాన మాదిగల సమస్యల కోసం ఐక్యంగా ఎవరు పోరాడుతారో వారికే మద్దతు చూపాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గ్యార నరేష్ అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని గుండగూడెం గ్రామంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా మాదిగల మరియు ఉపకులాల బ్రతుకులు మారడం లేదు. ఏ ప్రభుత్వం అయినా మాదిగల పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగలు విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మీసాల



ఉప్పలయ్య, గౌరవ అధ్యక్షులు రవి ప్రకాష్, మండల అధ్యక్షుడు సుధాకర్, గుండాల మండల అధ్యక్షుడు కృష్ణ, యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు విజయ్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు పరశురాములు, ప్రభాకర్, బోడ నరేష్, స్వామి, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపిగా సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** భువనగిరి ఎంపీగా సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు.



చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశవాద కాంగ్రెస్, మతోన్మాద బిజెపి, వేర్పాటు వాద బిఆర్ఎస్‌లను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులు డబ్బు సంచులతో ఎంపీ అభ్యర్థులుగా గెలవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న జహంగీర్‌ను పార్లమెంటుకు పంపాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, నాయకులు గోశిక కరుణాకర్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, దొడ్ల సెట్ అయ్యా, నరసింహ, వెంకటేశం, దొడ్ల అండాలు, గంగిరెడ్డి నాగలక్ష్మి , శంకరయ్య, బిక్షం, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డను గెలిపించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి పార్లమెంటు నుండి బీసీ బిడ్డగా బూర నర్సయ్య గౌడ్ భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్రంలో మంత్రిగా స్థానం కల్పిస్తామని ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రకాష్ గార్డెన్లో ఏర్పాటుచేసిన ఓబీసీ సామాజిక సమ్మేళనంలో వారు మాట్లాడుతూ గతంలో ఎంపీగా చేసి బోనగిరి ప్రాంతాన్ని 9,000 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు దేశంలో ఢిల్లీలో ఏఎంసీ ఉండగా మన యాదాద్రి జిల్లాలో నిర్మించడం బూర నర్సయ్య గౌడ్కే సాధ్యమని తెలిపారు ఈసారి గెలిస్తే ఎం ఎం టి ఎస్ ఆలేరు వరకు ఇచ్చే ప్రయత్నం చేస్తారని హామీ ఇచ్చారు బూరా ను ఆశీర్వదిస్తే బోనగిరి అభివృద్ధి చేసి చూపిస్తాడని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉటుకూరి అశోక్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి పట్టణ అధ్యక్షురాలు చింతకింది కీర్తన జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు గంగేష్ కమిటీ గారి కృష్ణ సందీపు పాల్గొన్నారు.

## మలేరియాకు చికిత్స కన్నా నివారణ సులభం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మలేరియా కు చికిత్స కన్నా నివారణ ఒకటే మార్గం అని వైద్యాధికారి డాక్టర్ మోజస్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిచే ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మోజస్ మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 న జరుపుకుంటారని తెలిపారు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం తప్పనిసరి నివాస ప్రదేశాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూడాలి. అనాఫిలిస్ దోమలు నీటి నిల్వల్లో గుడ్లు పెడుతుంది దోమతెరను ఉపయోగించాలి. అధిక జ్వరం , వణుకు వస్తుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని నివారణ మార్గాలు పాటించడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవచ్చు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.